గురుకులం పాలకొల్లుకు మార్చండి

మంత్రి నిమ్మల ఆదేశం

ప్రజాశక్తి - పాలకొల్లు

పట్టణంలోని గురుకులం యలమంచిలికి మార్చినా అవే సమస్యలు ఉన్నప్పుడు, పాలకొల్లులోనే అన్ని సౌకర్యాలు ఉన్న మరో భవనంలోకి మార్చాలని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. గురుకులంలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు గురువారం పాలకొల్లులో మంత్రిని కలిసి తమ పిల్లల పరిస్థితి వివరించారు. పాలకొల్లులో వలె కట్టుబాట్లలో సైతం తాగునీరు లేదన్నారు. కనీసం స్నానం చేసే నీరు కూడా లేదని, మరుగుదొడ్లలో నీరు లేదని ఫిర్యాదు చేశారు. దీంతో మంచి సౌకర్యాలున్న భవనాన్ని పాలకొల్లులోనే చూడాలని మున్సిపల్ కమిషనర్ విజయసారథి, ఎంఇఒలు శర్మ, వీరాస్వామిలను మంత్రి ఆదేశించారు.

గిరిజనుల భూముల జోలికొస్తే.. ఖబడ్దార్

భూముల్లో జెండా పాతి నినదిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, నేతలు, గిరిజనులు

వివాదాస్పద ఎల్‌టిఆర్ భూముల సేకరణ తగదు

మిగులు భూముల వెయ్యి ఎకరాలు కాకి ఎత్తికెళ్లిందా

కౌలు కింద ప్రతియేటా రూ.పది కోట్లు ఎవరికి వెళ్తుంది

తేల్చాల్సిన బాధ్యత కలెక్టర్, ఎంఎల్ఎలదే

బుట్టాయగూడెంలో డిగ్రీ కాలేజీ, మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి, జీలుగుమిల్లి, బుట్టాయగూడెం, జంగారెడ్డిగూడెం

బుట్టాయగూడెం, జీలుగుమిల్లి మండలాల్లో గిరిజనులు సాగు చేసుకుంటున్న ఎల్‌టిఆర్ భూముల జోలికొస్తే ఖబడ్దార్ అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పోలవరం నిర్వాసితుల పేరుతో తలెత్తుతున్న భూసమస్యపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం, రాష్ట్ర నేతలు మంతెన సీతారాం, ఆశోక్, జిల్లా కార్యదర్శి ఎ.రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు మొడియం నాగమణి, నాయకుల బృందం గురువారం ఏజెన్సీ ప్రాంతంలో పర్యటించింది. ఉదయం పది గంటలకు జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెం పంచాయతీ బర్రింకలపాడు చేరుకుని అక్కడున్న 22 ఎకరాల ఎల్‌టిఆర్ భూములను పరిశీలించారు. అధికారులు ఏవిధంగా ఇబ్బంది పెడుతున్నారో అక్కడ స్థానిక గిరిజనులు సిపిఎం నాయకులకు వివరించారు. భూములను సాగు చేయడంతోపాటు పట్టాలు వచ్చే వరకూ పోరాటం చేయాలని గిరిజనులకు నాయకులు తెలిపారు. అక్కడి నుంచి పి.అంకంపాలెం చేరుకుని గ్రామంలో గతంలో పోలవరం నిర్వాసితుల కోసం సేకరించి మిగిలి ఉన్న భూములను పరిశీలించారు. ఈ భూములను పోలవరం నిర్వాసితులకైనా ఇవ్వాలి, గిరిజనులకైనా పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ ఎర్రజెండా పాతారు. అనంతరం పి.అంకంపాలెం గ్రామంలో నిర్వాసితులనుద్దేశించి మాట్లాడారు. 2017లో భూసేకరణలో భాగంగా అదనంగా వెయ్యి ఎకరాలు సేకరించి ఇవ్వలేదన్నారు. ఆ భూములపై ఏడాదికి రూ.పది కోట్లు కౌలు రూపంలో ఎవరు తీసుకుంటున్నారో తేల్చాలన్నారు. ఎంఎల్ఎకు, కలెక్టర్‌కు ఈ విషయంలో బాధ్యత లేదా అని ప్రశ్నించారు. ఈ భూములు ఎవరి చేతుల్లో ఉన్నాయో వెంటనే తేల్చి అవసరమైతే వారిపై కేసులు పెట్టాలన్నారు. పేదలకు పంచే వరకూ స్థానిక ఎంఎల్ఎ బాధ్యత వహించాలన్నారు. వేరే ప్రాంతం నుంచి వచ్చే నిర్వాసితులకు ఎల్‌టిఆర్ భూములు ఇవ్వడం తప్పన్నారు. భూపోరాటం చేస్తున్న గిరిజనులకు సిపిఎం అండగా ఉంటుందన్నారు. అనంతరం బుట్టాయగూడెం మండలం రెడ్డిగణపవరం చేరుకుని గిరిజనుల సాగులో ఉన్న 16 ఎకరాల, మరో తొమ్మిది ఎకరాల భూములను పరిశీలించారు. ఆ భూములను సేకరించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని గిరిజనులు నాయకులకు వివరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గొద్దని, భూములు సాగు చేయడంతో పాటు పట్టాలు సాధించుకోవాలని నేతలు పిలుపునిచ్చారు. అక్కడి నుంచి ఏజెన్సీ శివారు గ్రామమైన ఇనుమూరు వెళ్లి అక్కడ గిరిజనులు పోరాడి సాధించుకున్న భూములను పరిశీలించి అంతా కలిసికట్టుగా పోరాడాలని సూచించారు. అనంతరం మండల కేంద్రం బుట్టాయగూడెం చేరుకుని గడిచిన పదేళ్లుగా నిర్మాణంలో ఉన్న డిగ్రీ కాలేజీ భవనాన్ని, 2021లో ప్రారంభించి ఇప్పటికీ పూర్తి చేయని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్య, వైద్యం కోసం ఏజెన్సీ ప్రాంతంలో చేపట్టిన డిగ్రీ కాలేజీ, ఆసుపత్రి నిర్మాణాలు మధ్యలోనే వదిలేయడం దారుణమన్నారు. రెండో అంతస్తులో సెంట్రింగ్ కట్టి ఇప్పటికీ శ్లాబ్ పోయలేదన్నారు. శ్లాబ్‌లోంచి ఇప్పుడే నీరు కారుతుందన్నారు. పనులపై క్వాలిటీ చెక్ చేసి ఆ భవనాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఇదే మండలంలో నిర్వాసిత కాలనీలు నిర్మించి ఆ ఇళ్లు ఇప్పటికీ లబ్ధిదారులకు ఇవ్వలేదన్నారు. అవన్నీ పాడైపోయాయని, ప్రజల సంపదను దుర్వినియోగం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు తెల్లం రామకృష్ణ, తెల్లం దుర్గారావు, ఎం.జీవరత్నం, యర్రంశెట్టి నాగేంద్ర, ధర్మల రమేష్, మడివి దుర్గారావు, అందుగులు ఫ్రాన్సిస్, గుడెల్లి వెంకట్రావు, పల్లంట్ల మంగరాజు, కారెం భాస్కరరావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

జనసేన నేతలను ఆహ్వానిస్తున్న శ్రీనివాసరావు

సిపిఎం సంఘాల్లో జనసేన నేతలు చేరిక..

జీలుగుమిల్లి మండలంలోని జనసేన నాయకులు రూప సత్యనారాయణ, శాకమూడి సాయి, రాఘవరాజు రామ్‌ప్రసాద్, మేకల అహరోల్, కొండపల్లి అంజి, వడ్డు రాము సిపిఎం ప్రజాసంఘాల్లో చేరారు. వారికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఎర్రకండువా వేసి ఆహ్వానించారు.



నేతలకు పనులు వివరిస్తున్న అధికారులు

ప్రాజెక్టును సందర్శించిన సిపిఎం బృందం

ప్రజాశక్తి - పోలవరం

పోలవరం ప్రాజెక్టును సిపిఎం బృందం గురువారం సందర్శించింది. తొలుత పోలవరం ప్రాజెక్టు వ్యూ పాయింట్ నుంచి ప్రాజెక్టును పరిశీలించారు. అనంతరం ప్రాజెక్ట్ ఎఇఇ చిరంజీవి ద్వారా ప్రాజెక్టులో జరుగుతున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు స్పిల్వే మీదుగా ఎగువ కాపర్ డ్యామ్ వద్దకు చేరుకుని డయాఫ్రం వాల్ పనులను పరిశీలించారు. అనంతరం అల్లూరి సీతారామరాజు జిల్లాకు బయలుదేరి వెళ్లారు.

అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

జిల్లావ్యాప్తంగా ఘనంగా మెగా పిటిఎం

విద్యార్థులు ఉన్నతస్థాయికి చేరుకోవాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

జిల్లావ్యాప్తంగా మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం గురువారం కన్నుల పండుగగా జరిగింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పాఠశాలలు కళకళలాడగా, ఆటలు, పాటలు, చర్చలు సమావేశాలతో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు బిజీబిజీగా గడిపారు. మధ్యాహ్నం అంతా కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. వేంద్రలోని శ్రీ భూపతిరాజు సుబ్బ తాతరాజు జెడ్‌పి హైస్కూల్‌లో జరిగిన జిల్లాస్థాయి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎస్‌పి అద్నాన్ నయీం అస్మీ, డిఇఒ నారాయణ విచ్చేశారు. హెచ్ఎం జివివి.శ్రీనివాస్ విద్యార్థుల ప్రగతి, ఉత్తీర్ణతా శాతం వివరించారు. డిఇఒ నారాయణ జిల్లా విద్యాశాఖ ప్రగతిని వివరించారు. అనంతరం కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో ముఖాముఖి మాట్లాడి విద్యార్థుల విద్యాప్రమాణాలను పరిశీలించారు. జిల్లా ఎస్‌పి అద్నాన్‌నయీం అస్మీ మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా విద్యార్థులు కష్టపడి చదవాలన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్లకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు పర్యవేక్షించాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యాలు సాధించే దిశగా దృష్టి సారించాలన్నారు. కలెక్టర్, ఎస్‌పి విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖాధికారి నాగలింగాచార్యులు, విద్యాశాఖ ఎడి ఎన్.సత్యనారాయణ, ఎంఇఒలు పివిఎస్.నాగరాజు, ఎంఇఒ ఎంఎన్.శ్రీమన్నారాయణ, గ్రామ సర్పంచి కడలి నాగేశ్వరి, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ కడలి వెంకట ఫణికుమారి, వైస్ ఛైర్మన్ బండారు వెంకట కనకారావు పాల్గొన్నారు.

భీమవరం : పగ్గం లాగుతున్న జిల్లా కలెక్టర్, ఎస్‌పి

పాలకొల్లు: విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మంత్రి నిమ్మల

ప్రతి తరగతికీ ఒక టీచర్

మంత్రి నిమ్మల రామానాయుడు

పాలకొల్లు: ప్రతి తరగతికీ ఒక టీచర్ ఉండేలా రాష్ట్రంలో మోడల్ స్కూళ్లను అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. గురువారం పట్టణంలోని బివిఆర్ఎం మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్‌లో జరిగిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి మంత్రి సహపంక్తి భోజనం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోకపోయినా చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం సొమ్ము జమ చేశారన్నారు. విద్యార్థులతో ముచ్చటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఎం వై.ప్రభాకరశాస్త్రి, కూటమి నేతలు పాల్గొన్నారు.

పాలకొల్లు రూరల్: లంకలకోడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొని మాట్లాడారు. మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహన్ రావు, విద్యాశాఖ అధికారులు శర్మ, గుమ్మళ్ల వీరస్వామి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. శివదేవుని చిక్కాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు పి.రాము అధ్యక్షత వహించారు.

లంకలకోడేరు హైస్కూల్ వద్ద మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి నిమ్మల రామానాయుడు వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటుచేసిన ప్రథమ చికిత్సా కేంద్రాన్ని సందర్శించారు. డాక్టర్ నవ్య జీవన్‌ను సిబ్బంది ద్వారా వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నాయి అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం టిబి ముక్త్ భారత్‌పై ర్యాలీ నిర్వహించారు. మాజీ ఎంఎల్‌సి అంగర రామ్మోహన్, గ్రామ సర్పంచి చొప్పల రజిని, ఎంపిటిసి ఆకుల ధనలక్ష్మి, సత్యనారాయణ రాజు, నెక్కంటి ఆదినారాయణ పాల్గొన్నారు

అక్రమ రిజిస్ట్రేషన్ చేస్తున్నారని ఆందోళన

ఉండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఘటన

ప్రజాశక్తి - ఉండి

తనకు చెందిన 32 ఎకరాల భూమిని అక్రమంగా వేరేవారికి రిజిస్ట్రేషన్ చేస్తున్నారంటూ కృష్ణా జిల్లా కృత్తివెన్ను మండలం చిన్న గొల్లపాలేనికి చెందిన ఏలూరు రంగబాబు ఆరోపించారు. ఆయన స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద గురువారం కొద్దిసేపు ఆందోళన నిర్వహించాడు. ఈ సందర్భంగా రంగబాబు మాట్లాడుతూ తన కుటుంబానికి చిన్న గొల్లపాలెంలో 32 ఎకరాల భూమి ఉందని, దానిపై కన్నుపడ్డ శ్రీనివాస్‌రెడ్డి గతంలో మొగల్తూరు సబ్ రిజిస్ట్రార్ వీరభద్రరావు ద్వారా అక్రమ రిజిస్ట్రేషన్ చేయించేందుకు ప్రయత్నించాడని ఆరోపించారు. దీనిపై తాను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో విచారించి వీరభద్రరావుని సస్పెండ్ చేశారని వివరించాడు. తాజాగా ఉండిలో శ్రీనివాసరెడ్డి తన భూమిని అక్రమ రిజిస్ట్రేషన్ చేయిస్తున్నాడనే అనుమానం ఉందని తెలిపాడు. దీనిపై ఉండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రాజును వివరణ కోరగా రంగబాబు కుటుంబానికి, రౌతుల వెంకటేశ్వరరావు కుటుంబానికి ఆస్తి గొడవలు ఉన్నాయని, అతని భూమి కేసు మచిలీపట్నం కోర్టులో నడుస్తుందని, దీనిని ఎవరూ రిజిస్ట్రేషన్ చేయలేరని తెలిపారు. .

సచివాలయం వద్ద జాబ్‌కార్డుల తనిఖీలు

వెల్ఫేర్ అసిస్టెంట్‌ను అంటూ డిఆర్‌పి బుకాయింపు

ప్రజాశక్తి - ఉండి

క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ పనులను పరిశీలించాల్సిన డిస్ట్రిక్ట్ రిసోర్స్‌పర్సన్‌లు సచివాలయం వద్ద కూర్చుని కాగితాల్లోనే పరిశీలించడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది. మహదేవపట్నం గ్రామంలో 2024-25 సంవత్సరానికి చేసిన ఉపాధి హామీ పనుల సోషల్ ఆడిట్‌కు సంబంధించి డిస్ట్రిక్ట్ రిసోర్స్‌పర్సన్ శ్రీనివాస్ సచివాలయం వద్ద కూర్చుని జాబ్ కార్డులను, దానికి సంబంధించిన పత్రాలను తనిఖీ చేయడం చర్చనీయాంశమైంది. దీనిపై ఇదేమిటని శ్రీనివాస్‌ను మీడియా ప్రశ్నించగా తాను వెల్ఫేర్ అసిస్టెంట్‌ను అని, పెన్షన్‌కు సంబంధించిన పత్రాలు చూస్తున్నానని బుకాయించడంతో అంతా విస్తుపోయారు. దీని వెనుక మర్మం ఏమిటో ఉన్నతాధికారులే తేల్చాలని పలువురు కోరుతున్నారు.

పెనుమంట్ర ఎల్ఇ పాఠశాలలో 3, 4, 5 తరగతులు కొనసాగించాల్సిందే

అధికారుల తీరుపై నేటి నుంచి ఆమరణ నిరాహార దీక్ష

పెనుమంట్ర సర్పంచి తాడిపర్తి ప్రియాంక, ఆమె భర్త ప్రసన

ప్రజాశక్తి - పెనుమంట్ర

పెనుమంట్ర ఎల్ఇ స్కూల్‌లో 3, 4, 5 తరగతులను యథావిధిగా కొనసాగించాలని కోరుతూ ఈ నెల 11వ తేదీన ఆమరణ నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు పెనుమంట్ర గ్రామ సర్పంచి తాడిపర్తి ప్రియాంక, ఆమె భర్త ప్రసన్న తెలిపారు. గురువారం వారు మీడియాతో మాట్లాడుతూ సుమారు నెల రోజులుగా ఎల్ఇ పాఠశాలలో 3, 4, 5 తరగతులు కొనసాగించాలని ఆందోళనలు చేపట్టి, వినతులిచ్చినా అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. దీనిపై నిరసనగా, తరగతులు ఇక్కడే కొనసాగించాలని కోరుతూ ఆమరణ దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు.

వినతిపత్రం అందజేస్తున్న సర్పంచి, భర్త

నారుమడులకు సాగునీరందించాలి

సిపిఎం మండల కార్యదర్శి షేక్ పాదుషా

ప్రజాశక్తి - పెనుగొండ

ఒక పక్క వర్షాలు పడక, మరో పక్క సాగునీరు అందక నారు మడులు ఎండిపోతున్నాయని సిపిఎం మండల కార్యదర్శి షేక్ పాదుషా తెలిపారు. గురువారం చినమల్లం గ్రామాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బ్యాంకు కెనాల్ నుండి సాగునీరు సరిగ్గా అందడం లేదని తహశీల్దార్ జి.అనిత కుమారికి తెలిపానని చెప్పారు. నారుమడులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరానని తెలిపారు. రైతులు పంట బోదెల్లో నీటిని ఆయిల్ ఇంజిన్లతో తోడుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. నీటి సంఘం కమిటీ మెంబర్ పొదల సూరిబాబుకు విషయం తెలిపినా పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. చినమల్లం, నడిపూడిలో పంట భూములు, నారుమడులు సాగును నీరు లేక ఎండిపోతున్నందున, ఉన్నతాధికారులు వ్యవసాయ పనులు ముందుకు సాగే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల విషయంలో అధికారుల పర్యవేక్షణ కొరవడిందన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న స్థానిక అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు చిలుకూరు ముఖర్జీ, కుడిపూడి ఉపేంద్ర, ముద్దల కిరణ్, మట్టపర్తి నాగరాజు, లాగా సత్యనారాయణ, సిపిఎం నాయకులు ఎస్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఎండిన నారు మడులను చూపుతున్న షేక్ పాదుషా

వర్షాకాలంలోనూ దాహం కేకలు..!

- కాలుష్యమయంగా వెంకయ్య వయ్యేరు పంట కాలువ
- అడుగంటిన తాగునీటి చెరువులు
- ప్రజల అవస్థలు

ప్రజాశక్తి - కాళ్ల

వర్షాకాలంలో ఉప్పుటేరు తీర ప్రాంతంలో దాహం కేకలు వినిపిస్తున్నాయి. తాగునీరు అందించేందుకు అధికారపక్షం చర్యలు తీసుకోకపోవడంతో ఆయా ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నిర్లక్ష్యం పది గ్రామాల ప్రజల పాలిట శాపంగా మారింది. జులై వచ్చినా వెంకయ్య వయ్యేరు పంట కాలువ ద్వారా స్వచ్ఛమైన నీరు రావడం లేదు. దీంతో ఉప్పుటేరు తీర ప్రాంతంలో తాగునీటి చెరువులు అడుగంటి పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. గుక్కెడు నీరు ఇవ్వండి మహాప్రభో అని ప్రజలు గొంతెత్తి అరుస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. వెంకయ్య వయ్యేరు పంట కాలువకు స్వచ్ఛమైన నీరు ఎప్పుడు వస్తుందో, ఎప్పటికి చెరువులు నింపుతారనేది తెలియని పరిస్థితి.

అడుగంటిన ఏలూరుపాడు తాగునీటి చెరువు

కాలుష్య మయంగా..

ఎగువున మురుగు కాల్వగా ఉన్న వెంకయ్య వయ్యేరు (చిలకంపాడు లాకుల దగ్గర నుంచి) దిగువ కొచ్చేసరికి పంట కాల్వగా మారుతుంది. ఒకనాడు వేలాది ఎకరాల ఆయకట్టుకు ఈ కాలువ నుంచి నీరందేది. అంతటి ప్రాధాన్యం ఉన్న కాలువ నేడు కలుషితమైపోతోంది. మరో పక్క ఆక్వా చెరువుల కారణంగా కాలువలో నీరు రంగుమారిపోతోంది. దీనికి తోడు జూన్ 1వ తేదీ నుంచి కాలువల ద్వారా నీటి సరఫరా వదిలిన తర్వాత కాలువలో ఉన్న గుర్రపు డెక్క నివారణకు రసాయనాలతో స్ప్రేయింగ్ పనులు నిర్వహించారు. ఆ కలుషిత నీరు ప్రవహిస్తూనే ఉంది. నల్ల రంగులో నీరు రావడంతో తాగునీటి చెరువుల్లో నింపుకునేందుకు పంచాయతీలు వెనుకడుగు చేయాల్సి వస్తోంది.

కాలుష్యమయంగా మారిన వెంకయ్య వయ్యేరు పంట కాలువ

అడుగంటిన చెరువులు..

పంచాయతీ చెరువుల పారుదలకు కూడా స్వచ్ఛత లేని నీరు అడ్డుకట్టగా నిలుస్తుంది. వెంకయ్య వయ్యేరు పంట కాలువ నుంచి అన్నయ్య కోడు బ్రాంచ్ కెనాల్ ద్వారా సుమారు 10 గ్రామాలకు ఈ కాలువ నీరే ప్రధాన ఆధారం. ఏలూరుపాడు, జువ్వలపాలెం, ప్రాతళ్లమెరక, పల్లిపాలెం, కలవపూడి, మోడీ, బోస్ కాలనీ 1, 3 గ్రామాల్లో తాగునీటి చెరువులు అడుగంటాయి.

ఇకనైనా అధికారులు, నీటి సంఘాల అధ్యక్షులు స్పందించి వెంకయ్య వయ్యేరు కాలువ కలుషితం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

స్వచ్ఛమైన నీటిని చెరువులోకి నింపాలి

అమీరపు ఫణి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ , కాళ్ల

వంతుల వారీలో తాగునీటి చెరువులు పూర్తిస్థాయిలో నింపుకోవాలి. వెంకయ్య వయ్యేరు పంట కాలువ నుంచి స్వచ్ఛమైన నీరు వచ్చినప్పుడే తాగునీటి చెరువులను నింపాలి. నీటిని పరీక్షించిన తరువాతే చెరువులోకి నింపుకోవాలని పంచాయతీ గ్రామ కార్యదర్శులకు ఆదేశించాం.

కూటమి ప్రభుత్వంలో కల్లు గీత వృత్తి నాశనం

కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుత్తిగ నరసింహమూర్తి

ప్రజాశక్తి - నరసాపురం

లక్షల మందికి అనాదిగా జీవనోపాధి కల్పిస్తున్న కల్లుగీత వృత్తిని కూటమి ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగానే నాశనం చేస్తోందని ఎపి కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుత్తిగ నరసింహమూర్తి అన్నారు. గురువారం నరసాపురం ఎక్సైజ్ సర్కిల్లోని గీత కార్మికుల సమావేశం స్థానిక మీరా గ్రంథాలయంలో బి.సోమేశ్వరంరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ కల్తీ మద్యం వరదలై పారుతున్నా, బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నా తొలగించలేని నిస్సహాయ స్థితిలో ప్రభుత్వం ఉందని తెలిపారు. నరసాపురం ప్రాంతంలో ఎక్సైజ్ డిపార్ట్మెంట్, సిండికేట్ల చేతిలో కీలుబొమ్మలా మారటం సిగ్గుచేటన్నారు. కల్లు వృత్తిని నాశనం చేస్తే మద్యం అమ్మకాలు మరింత విచ్చలవిడిగా పెంచుకోవచ్చనే ఆలోచనలో ఉందన్నారు. పక్క రాష్ట్రాల్లో కల్లు గీతకు బడ్జెట్లో నిధులు కేటాయించి, అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వృత్తికి రక్షణ ఉపాధి పెంచుతూ ప్రమాదాలు నివారించేందుకు సేఫ్టీ మోకులు ఉచితంగా ఇస్తున్నారని తెలిపారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.చంటి మాట్లాడుతూ బెల్ట్ షాపులు వెంటనే తొలగించి కల్లుగీత కుటుంబాలకు ఉపాధి చూపాలని కలెక్టర్‌ను అడుగుతామని, 14న గీత కార్మికులు మోకులు ధరించి రావాలన్నారు. ఈ సమావేశంలో గుబ్బల నాగరాజు, దొంగ వెంకటేశ్వర్లు, పంపన శ్రీను, వాకా అమూల్యారావు, మల్లుల మధన మోహన్‌రావు, డి.రాజు, కౌరు బాలయ్య పాల్గొన్నారు.

నరసాపురం : మాట్లాడుతున్న నరసింహమూర్తి

తణుకు: గ్రామాల్లో బెల్ట్ షాపులను రద్దు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కామన మునిస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక అమరవీరుల భవనంలో తణుకు డివిజన్ గీత కార్మికుల సహకార సొసైటీల అధ్యక్షుల సమావేశం కట్టా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మునిస్వామి మాట్లాడుతూ గీత కార్మికులు అనేక సమస్యలతో ఉన్నారని, కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. గ్రామాల్లో తాటి, ఈత చెట్లను దౌర్యంగా నరికేస్తున్నారని, వాటిని మార్కింగ్ ద్వారా ఆపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గీత కార్మికుల పట్ల వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందన్నారు. ఈనెల 14న కలెక్టర్‌కు గీత కార్మికుల సమస్యలను చెప్పుకుందాం, తరలిరండి అని పిలుపునిచ్చారు. అనంతరం గీత కార్మికుల పట్ల ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసన తెలిపారు. కల్లుగీత సహకార సొసైటీల అధ్యక్షులు కాసాని శ్రీనివాసు, తొంట ముత్యాలు కట్ట వెంకటేశ్వరావు, సిహెచ్.ఆదినారాయణ పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవకు అర్హుల జాబితా విడుదల

ప్రజాశక్తి - మొగల్తూరు

అన్నదాత సుఖీభవ పథకానికి అర్హుల జాబితా విడుదలైందని మండల వ్యవసాయాధికారి అబ్దుల్ రహీమ్ తెలిపారు. అర్హులైన రైతుల వివరాలు ఆన్‌లైన్‌లో లేకపోతే సంబంధిత రైతు సేవా కేంద్రంలో పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డులను తీసుకొచ్చి చూసుకోవాలని తెలిపారు. అయినా అర్హులైన రైతులకు ఆధార్ లింక్ కానిపక్షంలో విఆర్‌ఒను కలిసి ఆధార్ కార్డులు, పాస్ పుస్తకాలను నమోదు చేయించుకోవాలన్నారు. ఈ పథకానికి సంబంధించి ఈ నెల 13వ తేదీలోగా నమోదు చేయించుకోవాలని ఆయన రైతులకు సూచించారు.

కూటమి ప్రభుత్వంతో విద్యాభివృద్ధి

సమావేశంలో మాట్లాడుతున్న మంతెన రామరాజు

ప్రజాశక్తి - కాళ్ల

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతో విద్యారంగ అభివృద్ధికి సాధ్యపడుతోందని ఎపిఐఐసి ఛైర్మన్, టిడిపి జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు అన్నారు. గురువారం కలవపూడి హైస్కూల్లో నిర్వహించిన 'మెగా పేరెంట్స్ డే' సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. కూటమి ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తోందన్నారు. ప్రభుత్వం సమకూర్చిన వసతులతో విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన చేతుల మీదుగా మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంతెన పెద నరసింహరాజు, మంతెన చిన నరసింహరాజు, ప్రత్యేకాధికారి, ఇందిరా ప్రియదర్శిని పాల్గొన్నారు. ప్రయివేట్ పాఠశాలల విద్యార్థుల ఆరోగ్యంపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని మండల వైద్యాధికారి సరాబు సునీల్ అన్నారు. పెదఅమిరంలోని అల్లూరి స్కూల్లో నిర్వహించిన మెగా పేరెంట్స్ మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. మొక్కలు నాటి కార్యక్రమం నిర్వహించారు. కోపల్లె హైస్కూల్లో ప్రధానోపాధ్యాయిని కె.నిర్మలాదేవి అధ్యక్షత వహించారు. దాత కొత్తపల్లి కృష్ణంరాజు ఆర్థిక సహాయంతో పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు రూ.60 వేల విలువైన బహుమతులను అందజేశారు. గ్రామ సర్పంచి బి.నాగమణి, ఉప సర్పంచి బి.వెంకట పద్రాజు, ఐక్య ఫౌండేషన్ ఛైర్మన్ యలమర్తి ప్రసాద్ ఆచారి పాల్గొన్నారు. కోలనపల్లిలో మోడల్ ప్రయమరీ పాఠశాలలో మెగా పిటిఎంకు సర్పంచి సూర్యనారాయణమూర్తి, బొండాడ మెయిన్ పాఠశాల హెచ్‌ఎం వి.రాంబాబు, ప్రాత్యకమెరక పాఠశాల హెచ్‌ఎం కె.రామమూర్తిరాజు, జక్కరం మెయిన్ పాఠశాల హెచ్‌ఎం పి.రామరాజు తదితరులు హాజరయ్యారు.

పెనుగొండ : మండలంలోని అన్ని స్కూళ్లల్లో టీచర్స్ ఆత్మీయ సమావేశం పెద్ద ఎత్తున నిర్వహించినట్లు ఎంఇఒ శుభకర తెలిపారు. బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో బాలికల స్కూల్లో ఆయన మాట్లాడారు. గురుకుల పాఠశాలలో ఇరుకు గదిలో విద్యా బోధన చేస్తున్నారని, క్రీడా మైదానం లేకపోవడంతో విద్యార్థులకు ఇబ్బందిగా మారిందని తెలిపారు. సర్పంచి శ్యామలా పోని, కూటమి నాయకులు పాల్గొన్నారు.

నరసాపురం : పట్టణంలోని రుస్తుంబాద మున్సిపల్ హైస్కూల్, మండలంలోని ఎల్‌బిచర్ల హైస్కూల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఎంఎల్‌ఎ బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడాలంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని తెలిపారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, ఆర్‌డిఒ దాసిరాజు, ఆదన చంద్రశేఖర్, నాని పాల్గొన్నారు.

వీరవాసరం : గత వైసిపి పాలనలో పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిని అగౌరవపరుస్తూ ఉపాధ్యాయులను బ్రాందీ షాపుల వద్ద పర్యవేక్షకులుగా నియమించడం జరిగిందని ఎపి మహిళా ఆర్థిక సహకార కార్పొరేషన్ ఛైర్మన్ పీతల సుజాత అన్నారు. మండలంలో వివిధ ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన మెగా పిటిఎం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పది పరీక్షల్లో మండలంలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని వర్షినికి హెచ్‌ఎం మండా రామకృష్ణ రూ.పది వేలు నగదు బహుమతి అందజేశారు. వీరవాసరం హైస్కూల్లో పవాల ట్రస్ట్, యాప్స్ అసోసియేట్స్ వెస్ట్ గోదావరి కో ఆర్డినేటర్ ఉడప మానిక అధ్యక్షతన స్పేస్ ఫర్ లిటిల్ బర్డ్స్ పర్సనల్ సేఫ్టీ ఎడ్యుకేషన్‌పై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అలాగే వీరవాసరం ఎంఆర్‌కె, కొణితివాడ, తోలేరు, అండలూరు, రాయకుదురు, దూసనపూడి, జిల్లా పరిషత్ హైస్కూల్, జూనియర్ కళాశాలలో కార్యక్రమాలు నిర్వహించారు. జెడ్‌పిటిసి గుండా జయప్రకాష్ నాయుడు, వీరవల్లి చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

పెనుమంట్ర:పండుగ వాతావరణంలో మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలతో పాటు ఇంగ్లీష్ మీడియం స్కూళ్లలో గురు పౌర్ణమి వేడుకలతో పాటు, పేరెంట్స్, టీచర్స్ సమావేశాలు నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు విద్యా ప్రదర్శనలు చేయగా, తల్లిదండ్రులు ఉత్సాహంగా ఆటలు ఆడి సంబరాలు చేసుకున్నారు. నెగ్గిపూడి ఎనిఐజి జిల్లా పరిషత్ హైస్కూల్లో టిడిపి గ్రామ అధ్యక్ష కార్యదర్శులు చిర్ల బాలాజీ రెడ్డి, కట్టా వెంకట రమణ, మహిళా సంఘ నాయకులు పాల్గొన్నారు. పొలమూరు, పెనుమంట్ర జెడ్‌పి ఉన్నత పాఠశాలల్లో టిడిపి మండల నాయకులు వి.బుల్లి రామిరెడ్డి, మురళీ, రామకృష్ణ, ఎంపిడిఒ ఎంఎస్ఎం.ప్రభాకరరావు పాల్గొన్నారు. సంఘమిత్ర, వివేకానంద, విద్యార్థి, విజయ, గౌతమి, జెనిసిస్, విద్యా జ్యోతీ, శర్వాణి స్కూళ్లల్లో పేరెంట్స్, టీచర్స్ కార్యక్రమాలు నిర్వహించారు.

పాఠశాలల్లో ఉత్సాహభరితంగా పేరెంట్స్, టీచర్స్ మీట్

భీమవరం టౌన్: ఎంఎల్‌ఎకు సత్కారం

ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం దోహద పడుతుందని మండల ప్రత్యేక అధికారి హరి సూర్యప్రకాష్ అన్నారు. పాలమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిటిఎంకు సర్పంచి కాకర రాజేశ్వరరావు అధ్యక్షత వహించారు. సూర్య ప్రకాష్, ఎంఇఒ సర్వ శిక్ష అభియాన్ సుబ్రహ్మణ్యం మాట్లాడారు. డ్రాయింగ్, క్రాఫ్ట్ ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన ఫొటో స్టాల్‌ను ఆసక్తిగా తిలకించారు. అనంతరం మొక్కలు నాటారు. ఎంఇఒ ఉంగరాల నాగేశ్వరరావు, సిఎంఒ చంద్రశేఖర్, ఎంపిడిఒ ప్రభాకర్ రావు, హెచ్‌ఎం పాల్గొన్నారు.

భీమవరం టౌన్ : ఆదిత్య ఇంగ్లీష్ మీడియం స్కూల్లో మెగా పేరెంట్స్, టీచర్ మీట్ ఘనంగా నిర్వహించినట్లు స్కూల్ డైరెక్టర్ అండ్ కరస్పాండెంట్ లయన్ కృష్ణంరాజు తెలిపారు. ఈ మేరకు విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేయడమే కాకుండా తల్లిదండ్రులతో ప్రత్యేక ఆత్మీయ సమావేశం నిర్వహించి పలు అంశాలు చర్చించామని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆర్.శ్రీనివాస్, విద్యార్థి తల్లిదండ్రులు, అధ్యాపకులు పాల్గొన్నారు. అనాకోడేరు, డిఎన్‌ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అతిథులు మాట్లాడారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీన్ శ్రీహర్ష భగవాన్‌రాజు, ఎస్ఎంసి వైస్ ఛైర్మన్ కొల్లాటి విజయలక్ష్మి, ఎంపిటిసి మైనపు వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు దంతులూరి వల్లాల రాజు పాల్గొన్నారు.

గణపవరం : మండలంలోని అన్ని హైస్కూళ్లల్లో, జూనియర్ కాలేజీలో తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశాలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ఎంపిడిఒ బేబీ శ్రీలక్ష్మి, ఎంఇఒజి బాలయ్య, మండల ప్రతేకాధికారి ఎం.మల్లికార్జునరావు పాల్గొని మాట్లాడారు. బాలికల హైస్కూల్లో కూటమి నాయకులు, లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ ఈపూరి సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు అప్పారావు పాల్గొన్నారు. ఆయా స్కూళ్ల హెచ్‌ఎంల అధ్యక్షతన తల్లులకు విద్యార్థులతో పాదాభివందనం చేయించారు.

నరసాపురం : యర్రంశెట్టివారి పాలెం జిల్లా పరిషత్ హైస్కూల్లో పేరెంట్స్ కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆర్‌డిఒ దాసి రాజు హాజరయ్యారు. ఆర్ఒ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతిస్తోందన్నారు. అనంతరం పదిలో నియోజకవర్గ స్థాయిలో ప్రథమస్థానం సాధించిన విద్యార్థిని తెలగంశెట్టి ఉమాదేవికి స్కూల్ హెడ్‌మాస్టర్ కోలపర్తి శ్రీనివాసు తన భార్య పేరున రూ.10 వేలను ఆర్‌డిఒ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం స్కూల్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆర్‌డిఒ ప్రారంభించారు. అలాగే గామ సర్పంచి ఎర్రం శెట్టి నాగ ముత్యమాంబ దంపతులతో కలిసి ఆర్‌డిఒను సత్కరించారు. యర్రంశెట్టి బాబులు, కూనపురెడ్డి సూర్యనారాయణ, మేడిది శ్రీనివాస్, హైస్కూల్ ఛైర్మన్ కూనపురెడ్డి రాధాకృష్ణ, హెడ్ మాస్టర్ కోళ్లపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆచంట : మండలంలోని ఆచంట, కొడమంచిలి, కోడేరు కరుగోరుమిల్లి, భీమలాపురం వల్లూరు, పెనుమంచిలి, ఆచంట వేమవరం జెడ్‌పి, ఎంపి యుపి పాఠశాలలో పిటిఎం కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ పితాని తనయుడు వెంకట్ మాట్లాడారు. అనంతరం విద్యార్థులతో కలిసి తల్లిదండ్రులు సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. జెడ్‌పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు, చిలుకూరి సీతారాం, కేతా మీరయ్య, తమ్మినీడి ప్రసాద్, జవ్వాది బాలాజీ శ్రీనివాస్, కేతా మురళి, తాళం శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆకివీడు : స్థానిక జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్లో హెచ్‌ఎం పి.నాయుడు అధ్యక్షతన జరిగిన పిటిఎం కార్యక్రమంలో వక్తలు మాట్లాడారు. కార్యక్రమంలో నగర పంచాయతీ ఛైర్పర్సన్ జామి హైమావతి, దాత ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు కలిదిండి మహేశ్ వర్మ, టిడిపి నాయకులు, గొంట్ల గణపతి, బొల్లా వెంకట్రావు, గంధం ఉమా సత్యనారాయణ మాట్లాడారు. అనంతరం డాక్టర్ మహేష్‌వర్మ విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, విద్యా పరికరాలను అందజేశారు.

తాడేపల్లిగూడెం : విద్యార్థులకు విద్యతో పాటుగా వారికి అవసరమైన సదుపాయాలు కల్పించడంలో కూటమి ప్రభుత్వం ముందు వరుసలో ఉందని ఎంఎల్‌ఎ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్, ప్రభుత్వ జూనియర్ కాలేజీ, రావిపాడు ప్రభుత్వ స్కూల్, అల్లంపురం టిబిఆర్ సైనిక్ స్కూల్, విజ్ఞాన్ స్కూల్లో జరిగిన మెగా పేరెంట్స్ మీట్‌లో పాల్గొన్నారు. ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం బోర్డు ఛైర్మన్ వలవల బాబ్జి, బిజెపి కన్వీనర్ ఈతకోట తాతాజీ, కూటమి నాయకులు పాల్గొన్నారు. వాసవి జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ మద్దాల రామకృష్ణ మాట్లాడారు.

ఉండి: మహాదేవపట్నం మోడల్ స్కూల్, ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్ మీటింగ్‌లో ఎంఇఒ బి.జ్యోతి, గ్రామ సర్పంచి వనిమా నాగ వెంకట సుబ్బలక్ష్మి శ్రీనివాస్ మాట్లాడారు. దివ్య జూనియర్ కాలేజీలో, కాపుల పేట మోడల్ స్కూల్లో తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు చెన్నం శెట్టి హరినాయుడు పాల్గొని చిన్నారులకు టిఫిన్లు ఏర్పాటు చేశారు.

తణుకు : కూటమి ప్రభుత్వం విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిందని ఎంఎల్‌ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ తెలిపారు. వేల్పూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతోపాటు చిట్టూరి ఇంద్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎంఎల్‌ఎ పాల్గొని మాట్లాడారు. కూటమి నాయకులు, కార్యకర్తలతోపాటు,. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భీమవరం టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహిస్తుందని ఎంఎల్‌ఎ పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. చిన అమిరంలోని జెడ్‌పి హైస్కూల్, పట్టణంలోని ఎఆర్‌కెఆర్ మున్సిపల్ హైస్కూల్, శశి మెరిట్ స్కూల్, సిఎస్ఎన్ స్కూల్లో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎంఎల్‌ఎ మాట్లాడారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎంఎల్‌ఎ బహుమతులను అందజేశారు. ప్రధానోపాధ్యాయులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మొగల్తూరు : ప్రభుత్వ అందిస్తున్న సహకారాన్ని విద్యార్థుల సద్వినియోగం చేసుకుని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని విప్ బొమ్మిడి నాయకర్ సూచించారు. ముత్యాలపల్లిలో బండి ముత్యాలమ్మ జట్టు ఉన్నత పాఠశాలలో పేరెంట్స్, టీచర్స్ మీట్‌లో ఎంఎల్‌ఎ నాయర్, జెసి రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ఆర్‌డిఒ దాసి రాజు, తహశీల్దార్ కె.రాజ్‌కిషోర్, ఎంపిడిఒ సిహెచ్ త్రిశూలపాణి, ఎంఇఒలు పుష్పరాజ్యం, యు.శ్యామ్యూల్ జాన్, ప్రధానోపాధ్యాయుండు పాల్గొన్నారు.

నాపై తప్పుడు ప్రచారం సరికాదు

బిజిబిఎస్ మహిళా కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్

ప్రజాశక్తి - నరసాపురం

మాట్లాడుతున్న శ్రీనివాస్

బిజిబిఎస్ మహిళా కళాశాల అభివృద్ధికి నిస్వార్థంగా పని చేస్తున్నా, ఏ తప్పూ చేయని నాపై కిరాయి వ్యక్తులతో తప్పుడు ప్రచారం చేయడం సరికాదని ఆ కళాశాల కరస్పాండెంట్ నూలి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన నివాసంలో విలేకర్లతో మాట్లాడారు. 15 ఏళ్లుగా కరస్పాండెంట్‌గా, 10 ఏళ్లుగా అధ్యాపకునిగా సామాజిక, విద్యాపరంగా జీతం తీసుకోకుండా పని చేశానని తెలిపారు. అలాంటి నాపై బయట వ్యక్తుల చేత ఆస్తులు అమ్ముకున్నానని, జీతాలు ఇవ్వడం లేదని, మహిళలను వేధింపులకు గురి చేస్తున్నానని ఆరోపించడం సరికాదన్నారు. దీనిపై ఆర్‌డిఒ విచారణ చేశారని తెలిపారు. నేను తప్పు చేసి ఉంటే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదంటూ ప్రశ్నించారు. నాపై కొంత మంది చేసిన తప్పుడు ఆరోపణలపై న్యాయస్థానంలో కేసు ఫైల్ చేశారని తెలిపారు. బిజిపిఎస్ సంస్థ అభివృద్ధికి తనవంతు కృషి ఎప్పుడూ ఉంటుందన్నారు. విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వ కుండా వేధిస్తున్న వారిపై కూడా చర్యలు తీసుకోవాలని కోరామన్నారు.

'చంద్రబాబుది మోసపూరిత పాలన'

ప్రజాశక్తి - గణపవరం

చంద్రబాబుది మోసపూరిత పాలన అని ఉంగుటూరు మాజీ ఎంఎల్‌ఎ పుప్పాల శ్రీనివాస్‌రావు (వాసుబాబు) అన్నారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో జరిగిన వైసిపి ఉంగుటూరు నియోజకవర్గ వైసిపి కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. కూటమి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోస పూరిత పాలన చేస్తోందని విమర్శించారు. వైసిపి ఏలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మామిడి పల్లి జయప్రకాష్ మాట్లాడుతూ అమలు కాని హామీలతో చంద్రబాబు ప్రజలను నమ్మించి మోసం చేస్తున్నారని విమర్శించారు. సూపర్ సిక్స్‌తో ప్రజలను మభ్య పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హుల అందరికీ పథకాలు

ప్రజాశక్తి - భీమవరం టౌన్

భీమవరంలోని 37వ వార్డులో టిడిపి కమిటీ ఆధ్వర్యంలో యాదవుల వారి వీధిలో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన టిడిపి భీమవరం ఇన్‌ఛార్జి తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ కూటమి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసుకుంటూ వస్తున్నామన్నారు. టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ కూటమి ఏడాది పాలనపై ప్రజల అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకోవడానికి ఇంటింటికీ వస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు, వి.శ్రీనివాస్, క్లస్టర్ కన్వీనర్ పొత్తూరి బాపిరాజు, గౌడ, రజక కార్పొరేషన్ డైరెక్టర్లు పామర్తి వెంకటరామయ్య ఉప్పులూరి చంద్రశేఖర్ పాల్గొన్నారు. అనంతరం 34 నుండి 39వ వార్డు వరకూ 17 బూత్ కన్వీనర్లను, కో కన్వీనర్లను నియమించారు.

తణుకు : రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు చేస్తోందని ఎంఎల్‌ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 5, 6 వార్డుల్లో ఇంటింటికీ పర్యటించిన ఎంఎల్‌ఎ ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకుని మాట్లాడారు. ముఖ్యంగా యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'పెన్షనర్ల పట్ల ఉదాశీనత తగదు'

ప్రజాశక్తి - పెనుమంట్ర

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ పెన్షనర్ల పట్ల ఉదాసీన వైఖరి తగదని పెన్షనర్ల సంఘం మండల కార్యదర్శి, పిఆర్‌టియు జిల్లా గౌరవ అధ్యక్షులు పాలా ప్రసాద్ అన్నారు. గురువారం మార్టేరులో రోటరీ క్లబ్ భవనంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సంఘం అధ్యక్షులు తామాడ సత్యనారాయణ అధ్యక్షతన సమావేశంలో ప్రసాద్‌రావు మాట్లాడుతూ పెన్షనర్లకు రావాల్సిన డిఎ, పిఆర్‌సి బకాయిలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి సిహెచ్.సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 15న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

హౌసింగ్ బోర్డులో ప్రీ స్కూల్ ప్రారంభం

ప్రజాశక్తి - పాలకొల్లు

చిన్నతనం నుంచి పిల్లలను ఆట, పాటలతో చదివిస్తే అవి గుర్తించుకొని విద్యలో రాణిస్తారని లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షురాలు నందుల వెంకట రమణి చెప్పారు. పాలకొల్లు హౌసింగ్ బోర్డులో నూతనంగా ఆరుణ్య లిటిల్ ధర్మాస్ ప్రీ స్కూల్‌ను ఆమె గురువారం ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం 2, 3 సంవత్సరాల పిల్లలు సెల్ ఫోన్ కోసం మారాం చేస్తే ఇచ్చేస్తున్నామని, దీని కంటే ప్లేస్కూల్‌లో చేర్పిస్తే ఆడుతూ, పాడుతూ గురుకులం వలె విద్య నేర్చుకుంటారని చెప్పారు. ప్లే స్కూల్ నిర్వాహకులు తోట ఓల్గా, జగదీష్ మాట్లాడారు. ప్రముఖ ఆడిటర్ దివంగత కలిదిండి రామరాజు కుమార్తె సునీత, సత్యసాయి భక్తురాలు కలిదిండి నారాయణమ్మ, కెవిఎం ఛాంబర్స్ కళాశాల అడ్వయిజర్ నందుల సీతారామయ్య పాల్గొన్నారు.

చిన్నపుల్లేరులో గ్రామసభ రసాభాస

ఉండి: ఉపాధి హామీ చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని చిన్నపుల్లేరు గ్రామ సర్పంచి సావిత్రమ్మ రామరాజు అన్నారు. గురువారం ఉపాధి హామీపై గ్రామ సభ చిన్నపుల్లేరు పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి, ఉప సర్పంచి బొర్రా సువర్ణరాజు మాట్లాడారు. గ్రామంలో అవసరమైన పనులను గుర్తించి, జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్క ఉపాధి హామీ కూలీకి 100 రోజుల పని దినాన్ని కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్ పామర్తి కళ్యాణికి సూచించారు. డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ దుర్గ భవాని మాట్లాడుతూ పనులపై తనిఖీని నిర్వహించినట్లు తెలిపారు. సామాజిక తనిఖీలో గుర్తించిన అంశాలపై గ్రామ సభను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామంలో గత సంవత్సరం జరిగిన ఉపాధి హామీ పనులను సుమారు 24 లక్షల రూపాయలు జరగ్గా అందులో సుమారు 7 లక్షల రూపాయల అవకతవకలకు పాల్పడ్డారని గ్రామ ఉపసర్పంచి బొర్రా సువర్ణ రాజు ఆరోపించారు దీనిపై నిజాలు నిగ్గు తేల్చాలని అధికారులను కోరగా తెల్ల మొహం వేయడం అధికారుల వంతైంది. దీంతో తన వద్ద ఉన్న ఆధారాలను మండల పరిషత్ లో జరిగే సామాజిక తనిఖీ లో అధికారులకు సమర్పిస్తానని చెప్పడంతో కొంతమంది సువర్ణ రాజుతో వాగ్వాదానికి దిగారు. గ్రామ పెద్దలు కష్ణంరాజు రాంబద్ర రాజు జోక్యం చేసుకోవడంతో గొడవ సద్దుమణిగింది. పంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వంతో కేసుల పరిష్కారం

నరసాపురం:మధ్యవర్తులుగా శిక్షణ పొందిన న్యాయవాదులకు, ప్యానెల్ లాయర్స్‌కు, న్యాయ సేవా సంస్థ సభ్యులకు, పారా లీగల్ వాలంటీర్లకు, కక్షిదారులకు గురువారం సీనియర్ సివిల్ జడ్జి జి.గంగరాజు 'మధ్యవర్తిత్వం' పై దిశా నిర్దేశం కార్యక్రమాన్ని కోర్టు హాల్ వద్ద నిర్వహించారు. సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా త్వరితగతిన కక్షిదారులు కేసుల నుండి ఉపశమనం కల్పించవచ్చన్నారు. ఇందుకు ఇరుపక్షాల న్యాయవాదుల సహకారం అవసరమన్నారు. న్యాయమూర్తులు కూడా మధ్యవర్తిత్వంపై శిక్షణ పొందినట్లు తెలిపారు. ప్యానెల్ లాయర్లు, పారా లీగల్ వాలంటీర్లు కక్షిదారులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్.వరలక్ష్మి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.రాజ్యలక్ష్మి, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు చేగొండి బాలాజీ, కార్యదర్శి ఆర్.పుల్లాజీ పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం 1కె వాక్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఇంటర్నేషనల్ పెన్సింగ్ టోర్నమెంట్‌కు విశ్వకవి విద్యార్థులు

భీమవరం టౌన్:ఇంటర్నేషనల్ పెన్సింగ్ టోర్నమెంట్‌కు భీమవరం విద్యార్థులు ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమని ఎంఎల్‌ఎ పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఆగస్టు 1వ తేదీన థాయిలాండ్‌లో జరిగే ఇంటర్నేషనల్ పెన్సింగ్ టోర్నమెంట్‌కు ఇద్దరు భీమవరం విశ్వకవి స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంఎల్‌ఎ క్యాంపు కార్యాలయంలో గురువారం ఎంపికైన విద్యార్థులను ఎంఎల్‌ఎ అంజిబాబు అభినందించి ఒక్కొక్కరికి రూ.20 వేలు చొప్పున ప్రోత్సాహక బహుమతులను అందించారు. స్కూల్ డైరెక్టర్ పొట్లూరి రఘుబాబు మాట్లాడుతూ ఏపీ స్టేట్ చైల్డ్ అండర్ -10 బాలుర విభాగంలోఎం.హర్షిత్ శ్రీవర్మ (3వ తరగతి), బాలికల విభాగంలో కె.అన్యబెన్ (4వ తరగతి) స్టేట్ ద్వితీయ స్థానం, మహారాష్ట్ర నాసిక్‌లో జరిగిన ఆలిండియా పెన్సింగ్ అండర్ - 10 లో సిల్వర్ మెడల్ తోపాటు ద్వితీయ స్థానం సాధించి ఆగస్టు 1న థాయిలాండ్‌లో జరిగే ఇంటర్నేషనల్ పెన్సింగ్ టోర్నమెంట్‌కు అర్హత సాధించారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, జనసేన నాయకులు వబిలిశెట్టి రామకృష్ణ, విజ్జురోతి రాఘవులు, రామాయణం శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఆచంట :ఈనెల 11వ తేదీ శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు నరసాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.మధు కుమార్ తెలిపారు. చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా వల్లూరు, నీరు ల్లిపాలెం, కంబట్లపాలెం, వల్లూరు తోట, మట్టవా నిచెరువు, కరుగోరుమిల్లి, కందరవల్లి భీమలాపురం గ్రామాల్లో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి, ఏలూరు
ఇ.పి.నెం. 28/2024 ఇన్ ఒ.ఎస్.నెం. 47/2019

బిట్వీన్ :
పద్మనాభుని కిరణ్మయి ...డిక్రీహోల్డర్
మరియు
మల్లెంపల్లి లక్ష్మి మరియొకరు ...జడ్జిమెంట్‌డెటార్స్
డిక్రీహోల్డర్ దాఖలు చేసిన పబ్లికేషన్

పై నెంబరు గల ఇ.పి వారంటు గ్రంధములో 1వ జడ్జిమెంటు డెటార్ అయిన మల్లెంపల్లి లక్ష్మి, W/o. గోపాలరావు, డోర్ నెం. 4-17, బాపిరాజుగూడెం, పెదవేగి మండలం, ఏలూరు జిల్లా వారికి పై కోర్టులో **ది. 04-08-2025 తేదిన ఉదయం గం. 10:30 ని॥లకు** వాయిదా అయి ఉన్నది. సదరు తేదిన పై కోర్టులో స్వయంగా గాని, లేదా ప్లీడరు గారి ద్వారా కాని హాజరయి తమ ఆక్షేపణలు తెలియ పర్చుకొనవచ్చును. లేని ఎడల సదరు ఇ.పి తమ పరోక్షమున విచారణ చేయుదురని ఇందుమూలంగా తెలియచేయడమైనది.

ఆవుల జగన్మోహనరావు
పుప్పాల రామకృష్ణ
అడ్వకేట్లు, ఏలూరు
ఏలూరు జిల్లా
ఏలూరు
ది. 03-07-2025

ప్రకటన
మహారాజశ్రీ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), పాలకొల్లు వారి కోర్టులో
E.P.No. 8/2023 in O.S.No. 212/2021

Between:
DHr: అడ్డాల రాధకృష్ణ, తండ్రి: వెంకటేశ్వరరావు, బిజినెస్, ఆచంట గ్రామం, ఆచంట మండలం, ప॥గో॥జిల్లా.
Vs
JDr: సలాది సత్తిరాజు, తండ్రి: కృష్ణారావు, బిజినెస్, కరుగోరుమిల్లి గ్రామం, ఆచంట మండలం, ప॥గో॥జిల్లా.

పై నెంబరు గ్రంధంలో మీకు ఎన్ని పర్యాయములు శ్రీయుత కోర్టు వారి ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక అందుకోక కాలయాపన చేయుచున్నారని, దానిపై శ్రీయుత కోర్టు వారు పేపరు ప్రకటన అనుమతి మంజూరు చేసియున్నారు. శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం **ది. 06-08-2025 వ సం॥రం తేదీకి** వాయిదా అయివున్నది. కాబట్టి **ది. 06-08-2025 వ సం॥రం తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** మీ అభ్యంతరములు స్వయంగా గానీ, మీ అడ్వకేట్ గారి ద్వారా గాని మీ వాదన తెలియజేయవలసిందిగా కోరుచున్నాను. లేని యడల సదరు పై నెంబరు గ్రంధముని మీ పరోక్షమున తీర్మానించబడును అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

డి. సుబ్రహ్మణ్యం
పాలకొల్లు అడ్వకేట్, పాలకొల్లు
ది.05-07-2025 సెల్ నెం: 98491 73674

డాక్యుమెంట్ పోయినది

వేగివాడ సెంటర్ వద్ద ఒరిజినల్ సేల్ డీడ్ పోయినది. పేరు: వున్నమదల శ్యాం ప్రసాద్, తండ్రి: వున్నమదల కోటయ్య, సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.**1681/1985,** కాజా గ్రామము, మంగళగిరి (సబ్ రిజిష్టారు) గుంటూరు జిల్లా. డి నెం: **129రు, 137-2B, 137-2F** ఖాళీ ప్లాటు విస్తీర్ణము 1192 చ॥ గజాలు గల ప్లాటు, పోలీసుశాఖచే కోరబడిన విధముగా ఈ ప్రకటన చేయటమైనది.

వి. శ్యాం ప్రసాద్
సెల్ నెం: 99498 11954

ప్రకటన
మహారాజశ్రీ సీనియర్ సివిల్ (సీనియర్ డివిజన్) జడ్జి కోర్ట్, తాడేపల్లిగూడెం
I.A.No. 787/2024 in O.S.No. 37/2018

Between:
శీలంశెట్టి ఆదినారాయణ ...పిటిషనర్/ప్రతివాది
And
శీలం శ్రీనివాసరావు ...రెస్పాండెంట్/వాది

శీలం శ్రీనివాసరావు,
S/o. సూర్యనారాయణ, వయస్సు 42 సం॥లు,
D.No. 6-8-1-3, కొడేటి వారి స్ట్రీట్, ఓల్డ్ టౌన్, పాతూరు, 10th వార్డు, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో వాదికి ఎన్నిసార్లు పిటిషన్ నోటీసు పంపిననూ తీసుకొనకుండ Avoid చేయుచున్నందున Substitute సర్వీస్ ద్వారా అమలు జరుపుటకు ఉత్తర్వులు యిచ్చి **ది. 15-07-2025 వ సం॥రం తేదీకి** వాయిదా వేసి యున్నారు. కావున మీరు వాయిదా రోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేని యెడల మీ పరోక్షమందు పై నెంబరు పిటిషను తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

పుట్టా వేణుగోపాల చౌదరి
తాడేపల్లిగూడెం అడ్వకేట్,
ది.05-07-2025 తాడేపల్లిగూడెం
సెల్ నెం: 93469 60767

ప్రకటన
మహారాజశ్రీ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), పాలకొల్లు వారి కోర్టులో
I.A.No. 363/2024 in O.S.No. 171/2016

Between:
పిటిషనర్: గెద్దాడ ఉమా మహేశ్వరరావు అండ్ అనథెర్
Vs
రెస్పాండెంట్స్: కేతా భారతి అండ్ అథర్స్
ప్రపోజ్డ్ రెస్పాండెంట్స్/ప్రతివాదులు:
R.6. కట్ట పార్వతి, D/o. గుడాల సత్యనారాయణమ్మ, ఇలపకుర్రు గ్రామం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
R.7. గంగ భవాని, D/o. గుడాల సత్యనారాయణమ్మ, ఇలపకుర్రు గ్రామం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

పై నెంబరు గ్రంధంలో 4వ ప్రతివాది చనిపోయినందున మిమ్ములను ప్రపోజ్డ్ రెస్పాండెంట్స్ గా చేర్పించమని మీకు ఎన్ని పర్యాయములు శ్రీయుత కోర్టు వారి ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక అందుకోక కాలయాపన చేయుచున్నారని, దానిపై శ్రీయుత కోర్టు వారు పేపరు ప్రకటన అనుమతి మంజూరు చేసియున్నారు. శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం **ది. 21-07-2025 వ సం॥రం తేదీకి** వాయిదా అయివున్నది. కాబట్టి **ది. 21-07-2025 వ సం॥రం తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** మీ అభ్యంతరములు స్వయంగా గానీ, మీ అడ్వకేట్ గారి ద్వారా గాని మీ వాదన తెలియజేయవలసిందిగా కోరుచున్నాను. లేని యడల సదరు పై నెంబరు గ్రంధముని మీ పరోక్షమున తీర్మానించబడును అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

డి. సుబ్రహ్మణ్యం
పాలకొల్లు అడ్వకేట్, పాలకొల్లు
ది.05-07-2025 సెల్ నెం: 98491 73674

మహారాజశ్రీ 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్), భీమవరం వారి కోర్టులో
O.S.No. 135/2022

బిట్వీన్ :
ఇందుకూరి సునీల్ గౌతమ్ @
ఇందుకూరి సునీల్ గౌతమ్ వర్మ ...వాది
మరియు
పెన్మత్స వెంకట కృష్ణంరాజు ...ప్రతివాది

ప్రతివాది: శ్రీ పెన్మత్స వెంకట కృష్ణంరాజు,
S/o. లేట్: రామచంద్రరాజు, పెద లోగిళ్ళు, మోగల్లు, పాలకోడేరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.

పై నెంబరు గ్రంధములో ప్రతివాది అయిన శ్రీ పెన్మత్స వెంకట కృష్ణంరాజు గార్కి శ్రీయుత కోర్టు వారి ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను నోటీసులు పంపినను తీసుకొనక, అందుకొనక కాలయాపన చేయుచున్నారని, దానిపై శ్రీయుత కోర్టు వారు పేపరు ప్రకటన అనుమతి మంజూరు చేసియున్నారు. శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం **ది. 21-08-2025 వ సం.రం తేదికి** వాయిదా అయి వున్నది. కావున ప్రతివాది అయిన శ్రీ పెన్మత్స వెంకట కృష్ణంరాజు గారు **ది. 21-08-2025 వ తేదిన ఉదయం గం. 10:30 ని॥లకు** తమ అభ్యంతరములు స్వయంగా గాని, తమ అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీయుత కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియ చేసుకొనవలెను. లేని యడల సదరు ప్రతివాది అయిన శ్రీ పెన్మత్స వెంకట కృష్ణంరాజు గారిని పరోక్షమున తీర్మానించబడును అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

అల్లూరి వెంకటేశ్వరరాజు
ప్రదేశం: భీమవరం వాది తరపు అడ్వకేట్
ది. 10-07-2025 భీమవరం
సెల్: 98482 11102

ప్రత్యామ్నాయ దావా సమను ప్రకటన
In The Court Of Additional Civil Judge (Junior Division) cum Judicial Magistrate of First Class, Palakol
O.S.No. 39/2022

Between:
కొర్రా మునేశ్వరరావు ...వాది
Vs
మెట్ల రాజా ...ప్రతివాది
ప్రత్యామ్నాయ దావా సమను అమలు జరగవలసిన ప్రతివాది పేరు మరియు చిరునామా:

To: ప్రతివాది:
మెట్ల రాజా, తండ్రి: వెంకటేశ్వరరావు, R/o. 2వ వీధి, బ్రాడీపేట, పాలకొల్లు మండలం, పశ్చిమగోదావరి జిల్లా.

శ్రీ కోర్టు వారు పిటీషను I.A. No. 170/2025 in O.S. No. 39/2022 రులో **ది. 30-06-2025 వ సం॥రం తేదీన** జారీ చేసిన ఉత్తర్వులను అనుసరించి, ఈ దావాలో మీ హాజరుకై వాయిదా **ది. 25-07-2025 వ సం॥రం తేదీ** అయినందున, ఈ తేదీన **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పై తెల్పిన కోర్టు వారి యెదుట స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరయి మీకు ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకోవచ్చును. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంధము జరుపబడును.

(శ్రీ కోర్టు వారు ఉత్తర్వులననుసరించి)

చెరుకూరి మురళీధరరావు
పాలకొల్లు Advocate-Enroll.AP.No. 437/1984
ది.05-07-2025 పాలకొల్లు-534260
సెల్ నెం: 99482 22515

IN THE COURT OF 7th ADDITIONAL DISTRICT JUDGE ELURU
E.A.No.38/2025 in E.P.No.17/2024
O.S.No. 59/2016

Between:
Bala Veera Venkata Satyanarayana **... Decree-Holder**
And
Jupalli Seetharama Rao & Co
And others **...Judgement-Debtors**

NOTICE

5. Smt. Jupalli Anuradha, Wife of Seetharama Rao, Business, D.No. 45-B, Allasani Peddanna Veedhi, Ashok Nagar, Eluru. EJCJ.

Whereas the Decree-Holder filed E.A.No. 38/2025 to implead the proposed Parties 1 to 6 as LR of the 3 & 6 JDRs. The Honourable court order notice to 5th respondent in the above E.A.

Whereas as the notice addressed to the 5th respondent in the above E.A. not be served as last known address and the notice could not be served;

Whereas the Honorable court ordered notice to 5th respondent in the above E.A. by substituted service by way of publication;

You, are hereby called upon to appear in person before this Honourable court Eluru on 11-07-2025 at 10-30 A.M and state your objections if any. Lest the Execution petition will be decided ex-parte.

(As per court orders)
DEVULAPALLI SRIRAM
DEVULAPALLI KRISHNA SASTRY
Eluru Advocate,
Date: 07-07-2025 Eluru

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE WEST GODAVARI, ELURU
A.S.No.65/2024

Between:
Nallamothula Naga Venkata Satya Srinivasa Rao & others **... APPELLANTS**
And
Erla Naga Venkata Satyavathi And others **... RESPONDENTS**

NOTICE

8. Nallamotula Venkateswararao, S/o. Lakshmayya, RTC. Conductor, R/o. Guravayagudem, Jangareddigudem Mandal, W.G. District.
9. Nallamotula Satyanarayana, S/o. Laksnalah, Superintendent, DEO Office, Eluru of W.G. District. 9989108476
14. Parasaram Venkata Ratna Seetharamanjaneyulu, Son of Ratnamacharyulu Pujari, Kamavarapukota Village and Mandal.

Whereas the Appellants filed appeal against the Decree and Judgement in O.S.No.308/2015 on the file Principal Civil Judge (Senior Division) Eluru dated 18-12-2023. The Honourable court order notice to respondents in 8 & 9 in the above appeal.

Whereas as the notice addressed to the respondents 8 & 9 in the above Appeal could not be served as last known;

Whereas the Honorable court ardered notice to respondents 8 & 9 in the above Appeal by substituted service by way of publication.

You, are hereby called upon to appear in person before this Honourable court Eluru on 31-07-2025 at 10-30 A.M and state your objections if any. Lest the Appeal will be decided ex-parte.

(As per court orders)
DEVULAPALLI KRISHNA SASTRY
Eluru Advocate,
Date: 07-07-2025 Eluru

IN THE COURT OF THE 7th ADDITIONAL DISTRICT JUDGE ELURU
A.S.No.30/2024

Between:
Mulpuru Srikrishna Vasudeva Vara Prasada Rao **... APPELLANT**
Vs
Vegunta Dhanalakshmi & others **... RESPONDENTS**

NOTICE

2. Vegunta Srinivasa Rao, Son of Late Vegunta Purnachandra Rao. Employee, D.No. 1-26, H/o. Appannaveedu Village, Grampanchayat, Pedapadu Mandal.
3. Vegunta Niranjana Rao, Son of Late Vegunta Purnachandra Rao. Employee, D.No. 1-26, H/o. Appannaveedu Village, Grampanchayat, Pedapadu Mandal.
4. Vegunta Rama Krishna Rao, Son of Late Vegunta Purnachandra Rao. Employee, D.No. 1-26, H/o. Appannaveedu Village, Grampanchayat, Pedapadu Mandal.

Whereas the Appellant filed appeal against the order and Decree Dated 28-02-2022 passed in I.P.No.13/2015 on the file of Additional Senior civil Judge, Eluru. The Honourable court order notice in the above appeal to the respondents 2 & 4.

Whereas as the notice addressed to the respondents 2 & 4 in the above Appeal could not be served as last known address and the notice could not be served;

Whereas the Honorable court ardered notice to the respondents 2 & 4 in the substituted service by way of publication.

You, are hereby called upon to appear in person before this Honourable court Eluru on 24-07-2025 at 10-30 A.M and state your objections if any. Lest the Appeal will be decided ex-parte.

(As per court orders)
DEVULAPALLI SRIRAM
DEVULAPALLI KRISHNA SASTRY
Eluru Advocate,
Date: 07-07-2025 Eluru